RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 477 ఆదివారం 29 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా కంచ గచ్చిబౌలి
# అభివృద్ధి ఆగదు

**కంచ గచ్చిబౌలిలో కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల మందికి ఉద్యోగాలు**

**ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ**

**కాలుష్య నివారణకు కార్యాచరణ**

**నగరాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి**

**రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ముందుకు**

**ప్రజల దాహార్తిని తీర్చిన పీజేఆర్ చేసిన కృషి మరువలేనిది: సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయని తెలిపారు. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారని చెప్పారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేదన్నారు. 'పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే, చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు అని సీఎం గుర్తు చేశారు. 'ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు. 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి అని సీఎం స్పష్టం చేశారు. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షాకాలంలో వానలు కురిస్తే చెన్నై నగరం అతలాకుతలమవుతోంది. మరోవైపు బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి' అని సీఎం అన్నారు."ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్

మిగతా 2లో

## రోదసి యాత్ర నాది మాత్రమే కాదు
# భారతదేశానిది

**అంతరిక్షం నుంచి ప్రధాని మోదీతో శుభాంశు**

**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ**



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. ఐఎస్ఎస్‌కు చేరుకోవడం గర్వంగా ఉందని శుక్లా అన్నారు. అలాగే తాను సురక్షితంగా ఉన్నట్లు మోదీకి తెలిపారు. శుభాంశు శుక్లాతో ప్రధాని సంభాషణ జరుపుతుండగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో భారత్ మాతా కీ జై నినాదం మోగింది.

## ఆర్టికల్ 370
# ఐక్య భారత్ స్ఫూర్తికి విరుద్ధం

**ఆర్టికల్ 370 రద్దుపై సీజేఐ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**

న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగం అనే ఆలోచనను ఎప్పుడూ ఇష్టపడలేదని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలనే కేంద్రం నిర్ణయాన్ని సమర్థించారు.



# వ్యక్తిత్వ హననం చేస్తే ఖబడ్దార్

**మీడియా ముసుగులో విషం చిమ్ముతున్నారు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



## కమలానికి
# కొత్త బాస్

**3 రోజుల్లో ఎన్నిక**

**ఆ నేతవైపు అధిష్ఠానం మొగ్గు**

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ముహూర్తం ఖరారు**

**నేడు నోటిఫికేషన్**


**సోమవారం ఎన్నిక**

**మంగళవారం రోజున అధ్యక్షుడిని ప్రకటించనున్న అధిష్ఠానం**



తీవ్ర ఉత్కంఠ రేపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది.

# తెలంగాణ భవన్ వద్ద హైడ్రామా



**వారెంట్ లేకుండా ఎలా వస్తారని పోలీసులను అడ్డుకున్న నేతలు**

**బీఆర్ఎస్ కార్యాలయంలోకి దూసుకెళ్లే యత్నంతో తీవ్ర ఉద్రిక్తత**

**అభ్యంతరం వ్యక్తంచేసిన లీగల్ టీం..**


**ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం**

**బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టు**

*తెలంగాణ భవన్ వద్ద పోలీసుల ఓవరాక్షన్.. వారెంట్ లేకుండా ఎలా వస్తారని పోలీసులను అడ్డుకున్న నేతలు ఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేశారు. శనివారం రాత్రి తెలంగాణ భవన్‌కు పెద్ద సంఖ్యలో చేరుకొని లోనికి దూసుకెళ్లేందుకు యత్నించగా బీఆర్ఎస్ నాయకులు మధుసూదనాచారి, బాల్క సుమన్, తాతా మధు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పావనీగౌడ్ తదితరులు అడ్డుకున్నారు.*

# మహా న్యూస్ ఛానల్‌పై దాడి

**ఖండించిన ప్రముఖులు**



## హనుమకొండ జిల్లా
# తాటికాయలలో దారుణం

**మహిళకు గుండుగీసి.. వివస్త్రను చేసి!..**

**వివాహేతర సంబంధం నెపంతో జనవాంగంలో జడిపోసి పైశాచికం**

**పోలీసుల అదుపులో నిందితులు**

**ఘటనపై ఆరా తీసిన మహిళా న్యాయమూర్తులు**



## భారత్‌కు 'సామ్యవాదం'
# అవసరం లేదు

**'లౌకికవాదం' మన సంస్కృతికి మూలం కాదు**

**రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'లౌకిక', 'సామ్యవాద' పదాలను సమీక్షించాలి**

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**



రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'లౌకిక', 'సామ్యవాద' పదాలను సమీక్షంచాలని ఆర్?ఎస్?ఎస్? చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దీనిపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధి ఆగదు

పోటీ పడాలి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది." – రేవంత్ రెడ్డి, సీఎం హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు సీఎం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. నగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తామన్నారు. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నామని చెప్పారు. నగరంలోని నాలాలు కబ్జాలకు గురవడం వల్లే ముంపు సమస్య తీవ్రత పెరిగిందని, చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసిందని గుర్తు చేశారు. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారని మండిపడ్డారు. బతుకమ్మకుంటను బీఆర్?ఎస్? నాయకులు ఆక్రమించుకుంటే, కబ్జా నుంచి విడిపించామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ హననం చేస్తే ఖబడ్దార్!

హైదరాబాద్, జూన్ 28 : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనతోపాటు పార్టీ నేతలపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. అరాచక రాజకీయాలను సాధారణ జనజీవనంలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ అరాచక మూకలు మీడియా, సోషల్ మీడియా ముసుగులో తమపై అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిజం ముసుగులో కొన్ని మీడియా సంస్థల యజమానులు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ రాజకీయ ఎజెండాను అమలు చేసేందుకు దండుపాళ్యంముఠాలా మారాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీడియా ముసుగులో కొందరు కావాలని చేస్తున్న నీచమైన దుష్ప్రచారంతో తనకు ఏమాత్రం ప్రభావం పడదని కేటీఆర్ పేర్కొన్నారు. కానీ, పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననంతో తన కుటుంబసభ్యులు తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా స్వేచ్ఛ పేరుతో తెలంగాణ స్వాభిమానాన్ని హేళన చేస్తున్న వైఖరి తన శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులకు బాధ కలిగిస్తున్నదని తెలిపారు. అబద్ధాలను వెనకుండి నడిపిస్తున్న వారితోపాటు దుర్మార్గపూరితంగా ఇలాంటి నీచ పనులు చేస్తున్న ప్రతి ఒకరినీ తగిన రీతిలో చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టంచేశారు.

## మహా న్యూస్ ఛానల్‌పై దాడి

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. హైదరాబాద్?లోని ఛానల్ కార్యాలయంపై దుండుగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని సీఎం అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరని స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సీఎం చంద్రబాబు సంఘీభావం ప్రకటించారు. హైదరాబాద్‌లో మీడియా ఛానల్‌పై జరిగిన దాడిని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై దాడి గర్హనీయమని అన్నారు. మీడియాలో ప్రసారమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలుంటే చట్టపరమైన మార్గాల్లో స్పందించాలి కానీ అందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని పవన్ మండిపడ్డారు. మీడియా ఛానల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలన్నారు. దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు.

## హనుమకొండ జిల్లా తాటికాయలలో దారుణం

సుబేదారి, జూన్ 28 : ఓ మహిళ పట్ల మరో మహిళ పాశవికంగా ప్రవర్తించింది. తన భర్తతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నదనే ఆగ్రహంతో సదరు మహిళ పట్ల దారుణంగా ప్రవర్తించింది. ఆమెను చెట్టుకు కట్టేసి జుట్టు కత్తరించి, జననాంగంలో జీడి పోసిన అమానవీయ ఘటన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఆరు రోజుల క్రితం జరగ్గా ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాటికాయలకు చెందిన గంగకు ములుగు జిల్లా బొల్లోనిపల్లికి చెందిన రాజుతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. రాజు తన బంధువైన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని, పది రోజుల క్రితం ఆమెతో కలిసి ఊరు వదిలిపెట్టిపోయాడు. గంగ సదరు విషయం తెలుసుకొని పిల్లలతో తాటికాయలకు వచ్చి భర్త విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పింది. గంగ కుటుంబ సభ్యులు వారిద్దరినీ ఐదు రోజుల క్రితం వెతికి తాటికాయలకు తీసుకొచ్చారు. రాజుతో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను ఇంటి ముందు చెట్టుకు కట్టేశారు. వివస్త్రను చేసి.. గుండు గీసి, మర్మాంగాల్లో జీడి పోశారు. 'నేను తప్పు చేశాను క్షమించండి' అని ఆ మహిళ వేడుకున్నా వినకుండా చెప్పులతో దాడిచేశారు. రాజుకు కూడా గుండు గీయించారు. ఈ అమానుష ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ దారుణ ఘటనను పోలీసు అధికారులు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ధర్మసాగర్, మడికొండ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్‌కుమార్, కిషన్, ఎస్సైలు, సిబ్బంది శనివారం తాటికాయల గ్రామానికి వెళ్లి దారుణానికి పాల్పడిన రాజు భార్య గంగ, ఆమె సోదరులు రమేశ్, యాకయ్య, తిరుపతితోపాటు దాడికి పాల్పడిన మరో పది మంది కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారణ చేపట్టారు. ఈ ఘటన జరిగిన తరువాత రాజుతోపాటు సదరు మహిళ కనిపించకుండాపోయారు. వారిద్దరు ఎటు వెళ్లారు అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు

# అంబేద్కర్ ఐక్య భారత్ స్ఫూర్తికి విరుద్ధంగా ఆర్టికల్ 370

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని ఊహించారని సుప్రీంకోర్టు ప్రధాన నాగ్‌పూర్: న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగం అనే ఆలోచనను ఎప్పుడూ ఇష్టపడలేదని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలనే కేంద్రం నిర్ణయాన్ని సమర్థించారు. ఒకే రాజ్యాంగం కింద ఐక్య భారత్ అనే డాక్టర్ అంబేద్కర్ దార్శనికత నుంచి సుప్రీంకోర్టు ప్రేరణ పొందిందని తెలిపారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. "ఆర్టికల్ 370ని సవాలు చేసినప్పుడు అది మా ముందుకు వచ్చింది. విచారణ జరుగుతున్నప్పుడు "ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుంది. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరం" అని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను నేను గుర్తుచేసుకున్నాను" అని ఆయన తెలిపారు. రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్?ను విమర్శించారని జస్టిస్ గవాయ్ గుర్తుచేశారు. అయితే రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని సీజేఐ అన్నారు. పొరుగు దేశాల్లో పరిస్థితిని చూడండని, కానీ మన దేశం సవాళ్లను ఎదుర్కొన్నప్పుడల్లా అది ఐక్యంగానే ఉందని తెలిపారు. మరోవైపు కేంద్ర మంత్రి నితిన్ గవాయ్ మాట్లాడారు జస్టిస్ గవాయ్ రాజ్యాంగ ప్రవేశిక ఉద్యానవనాన్ని ప్రారంభించి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. రాజ్యాంగం రూపంలో డాక్టర్ అంబేద్కర్ దేశానికి ఇచ్చిన విలువైన బహుమతి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలు కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, శాసనసభ, మీడియా అని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొందని నితిన్ గడ్కరీ అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తిగా గవాయ్ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొనియాడారు. రాజ్యాంగ అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని రాజ్యాంగం ప్రవేశిక ప్రతి విద్యార్థికి చేరుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రవేశిక విలువలను అంగీకరిస్తే, దేశంలోని 90 శాతం సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని చెప్పారు.

# భారత్‌కు 'సామ్యవాదం' అవసరం లేదు

ఢిల్లీ: రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'లౌకిక', 'సామ్యవాద' పదాలను సమీక్షించాలని ఆర్?ఎస్?ఎస్? చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దీనిపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు సామ్యవాదం అవసరం లేదని, లౌకిక వాదం మన సంస్కృతికి మూలం కాదని పేర్కొన్నారు. అందుకే ఈ అంశంపై సమగ్ర చర్చ జరగాలని పేర్కొన్నారు. వారణాసిలో అత్యవసర పరిస్థితి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'అప్పుడు మన దేశానికి బాహ్య, అంతర్గత భద్రతకు ఎలాంటి ముప్పు లేదు. ప్రధానమంత్రి కుర్చీకి మాత్రమే ముప్పు ఉంది. అందుకే జూన్1975 జూన్? 25 రాత్రి మంత్రివర్గ సమావేశం లేకుండానే ఎమర్జెన్సీ ప్రకటించారు. తన అధికారాన్ని కాపుడుకోవడానికి అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించారు. ఆ సమయంలో నాకు 16 ఏళ్లు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ కింద అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఆ చీకటి రోజులను గుర్తుచేసుకుంటే నాకు గగుర్పాటు కలుగుతుంది. ఎమర్జెన్సీ సమయంలో తుర్క్‌మాన్ గేట్ వద్ద ఇళ్ల కూల్చివేత, బుల్డోజర్లతో ప్రజలపై దాడులు, ఎదురించిన వారిపై కాల్పులు జరిపారు. ఇది ప్రజలపై తుపాకీ కాల్పులు కాదు. ఇది రాజ్యాంగ హత్య. ఎలాంటి న్యాయ వ్యవస్థ హక్కులను తగ్గించడం, అన్ని పౌర హక్కులను సస్పెండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను మూసివేశారు. ఇది రాజ్యాంగ హత్య. దేశాన్ని ఒక పెద్ద జైలుగా మార్చారు. విపక్ష నాయకులు, విద్యార్థులనూ జైల్లలో పెట్టారు. కాంగ్రెస్ పార్టీనే రాజ్యాంగాన్ని హతమార్చింది' అని చౌహాన్ అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పేరును ప్రస్తావించకుండా రాజ్యాంగ ప్రతిని పట్టుకునే హక్కు ఆయనకు లేదని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ అన్నారు. 'ఆ చీకటి రోజులు ఇప్పటికీ గుర్తుండిపోయాయి. నియంతృత్వం కాంగ్రెస్ డీఎన్?ఏలోనే ఉంది. రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని తిరిగేవారు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని నేర్చుకోవాలంటే ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర నేర్చుకోవాలి. బీజేపీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవిస్తుంది. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునే గొప్ప ప్రక్రియను మోదీ ప్రారంభించారు. కాంగ్రెస్ చేసిన తప్పులకు దేశానికి క్షమాపమ చెప్పాలి' అని చౌహాన్ తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'లౌకిక', 'సామ్యవాద' పదాలను కొనసాగించడంపై సమీక్ష జరపాలని గురువారం ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె వ్యాఖ్యలు చేశారు. ఈ పదాలు డాక్టర్? బీఆర్? అంబేద్కర్ రూపొందించిన అసలు రాజ్యాంగంలోని లేవని, అవి ఎమర్జెన్సీ సమయంలో చేర్చారని అన్నారు. ఈ క్రమంలో ప్రతిపక్షాలు దీనిపై స్పందిస్తుండగా శివరాజ్ సింగ్ చౌహాన్ ఇలా వ్యాఖ్యలు చేయడం ప్రాదాన్యతను సంతరించుకున్నాయి.

## కమలానికి కొత్త బాస్

హైదరాబాద్: తీవ్ర ఉత్కంఠ రేపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఆదివారం నోటిఫికేషన్ జారీ చేయనుంది. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జీ శోభాకరండ్లాజే సోమవారం రాష్ట్రానికి రానున్నారు. అధిష్ఠానం సూచించిన నేత వద్ద నామినేషన్ స్వీకరించనున్నారు. జులై ఒకటో తేదీన రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనున్నారు. బీసీ నినాదంతో ముందుకు వెళ్తున్న బీజేపీ, రాష్ట్ర అధ్యక్షుడిని బీసీని చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అందరికీ ఆమోదయోగ్యుడైన లక్ష్మణ్ వైపు అధిష్ఠానం మొగ్గ చూపినట్లు తెలిసింది. లక్ష్మణ్ సుముఖత వ్యక్తం చేయనట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర అధ్యక్షుడిని ఎవరిని నియమిస్తారనే దానిపై కాషాయ శ్రేణులతో పాటు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. జులై 1న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఆదివారం నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రకటించింది. సోమవారం నామినేషన్ ప్రారంభం అవుతుందని, అనంతరం జులై 1వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికను కమలం పార్టీ నిర్వహించనుంది. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్? రెడ్డి కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

ఏపీలో నోటిఫికేషన్ విడుదల : బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సైతం నోటిఫికేషన్ విడుదలైంది. 3 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. కమలం పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా సత్య నారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. జులై 1వ తేదీన పార్టీ నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. 30వ తేదీన నామినేషన్ స్వీకరణ, అదే రోజు సాయంత్రంలోపు ఉప సంహరణ ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# టీవీ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహాన్యూస్ ఛానల్‌పై కొందరు అగంతకులు దాడి చేశారు. మధ్యాహ్నం సమయంలో 20 మంది వరకు ఒక్కసారిగా కార్యాలయం వైపు దూసుకెళ్లి కర్రలు, రాడ్లతో విరుచుకుపడ్డారు. కార్యాలయం వెలుపల ఉన్న ఉద్యోగుల వాహనాలు, పర్నీచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పూల కుండీలను పగులగొట్టారు. అభిమాన నాయకులను కించపరిచేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని నినాదాలు చేశారు. కొందరు కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ ఘటనలో ఇద్దరు మహాన్యూస్ సిబ్బంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు మహాన్యూస్ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. మహాన్యూస్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినటు విజయ్ కుమార్ తెలిపారు. దాడికి నిరసనగా మహాన్యూస్ ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఓ రాజకీయ పార్టీకి చెందిన వారే కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని మహాన్యూస్ ఛైర్మన్ మారెళ్ల వంశీకృష్ణ ఆరోపించారు .హైదరాబాద్‌లోని మహా న్యూస్ టీవీ ఛానెల్‌పై దాడి ఘటన నేపథ్యంలో ఛానెల్ కార్యాలయాన్ని వివిధ రాజకీయ పార్టీల నేతలు సందర్శించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సీపీఐ నేత నారాయణ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ ఘటనను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. ఇది హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ దాడి ఘటనలో ఛానెల్ కార్యాలయంలోని ధ్వంసమైన ఫర్నీచర్, కిటికీలు, రెండు రకాల కార్లను పొన్నంతో పాటు ఇతర నేతలు పరిశీలించారు. మరోవైపు ఛానెల్ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఖండించారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే శాంతియుతంగా తెలియజేసే విధానం ప్రజాస్వామ్యయుతంగా ఉండాలన్నారు. ఇందుకు భిన్నంగా భౌతికంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. మహాన్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులంతా తప్పకుండా ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ దాడికి కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావు లేదని పేర్కొన్నారు. మహాటీవీకి లీగల్ నోటీసులు పంపిన బీఆర్ఎస్ : మహా టీవీ న్యూస్ ఛానెల్‌కు బీఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులను పంపించింది. ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ నేతలపై అసత్యాలు ప్రసారం చేశారని అందులో పేర్కొన్నారు. జర్నలిజాన్ని ప్రజా ప్రయోజనాలకు వాడాలని బీఆర్ఎస్ మహాటీవీకి విజ్ఞప్తి చేసింది. మహాటీవీ తమ విధానాన్ని మార్చుకోకపోతే పరువు నష్టం దావా సైతం వేస్తామని, క్రిమినల్ డిఫమేషన్ చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ హెచ్చరించింది.

### తెలంగాణ భవన్ వద్ద హైడ్రామా

హైదరాబాద్, జూన్ 28 బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేశారు. శనివారం రాత్రి తెలంగాణ భవన్‌కు పెద్ద సంఖ్యలో చేరుకొని లోనికి దూసుకెళ్లేందుకు యత్నించగా బీఆర్ఎస్ నాయకులు మధుసూదనాచారి, బాల్క సుమన్, తాతా మధు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పావనీగౌడ్ తదితరులు అడ్డుకున్నారు. విషయం తెలిసి పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో చేరకొని పోలీసుల తీరుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి ఎలా వస్తారని ప్రశ్నించడంతో కొద్దిసేపు నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. వారెంట్ లేకుండా లోనికి వెళ్లవద్దని పార్టీ లీగల్ టీం సభ్యులు సైతం అభ్యంతరం చెప్పారు. నాటకీయ పరిణామాల మధ్య గేటు బయట బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహా న్యూస్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు ఆయనను అదుపులోకి తీసుకొని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# కరుణించావా.... వరుణదేవ!






మనప్రజాప్రతినిధి//జైరాబాద్:దేశానికీ వెన్నెముక గా పేర్కొంటున్న రైతు ఈ ఖరీఫ్ సీజన్లో ఎంతో సంతోషంతో ముందస్తుగా ఋతుపావనాలు మన రాష్ట్రమ్ లో ప్రవేశి స్తున్న ఆనందంలో పత్తి,సోయబీన్,కంది తదితర పంటలు వేసుకున్నారు. కానీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఎంతో ఆశ తో ఒక ఎకరా కి దాదాపు 5 నుండి 8 వేయిల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు వేసిన ఆ రైతుల ఆశలలు అడియాసాలు అయ్యయ్.నీటి నిలువలున్న రైతులు కూడా స్ప్రింక్లర్ ల తో పంటలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు, కానీ దానికి తోడు కరెంటు కూడా సమస్యగా మారింది. దిక్కుతోచని రైతులు ఎం చేయాలో తెలియక వర్షాలకోసం ఎదురుచూడడం తప్ప ఇంకేం చేయలేని పరిస్థితి, ప్రకృతి కరుణించక ఇటు ప్రభుత్వసహాయం కూడా అంతంతా మాత్రంగా ఉండడం తో రైతులు అప్పుల పాలై ఉన్న నమ్ముకున్న భూమి ని అమ్ముకొని కూలి పనులకోసం పట్నాలకు వలస గా వెళుతున్నారు, ఒక వేళ అదృష్టం ఉండి పంట పండిన కూడా దళారీ ల చేతిలో మోసపోయే రైతులు ఎందరో కాబట్టి ఈ విధంగా నష్టపోయినా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఓట్లకు ముందు రైతులకు ఏదేదో చేస్తాం అని ప్రగాల్భాలు పలికే నాయకులు ఆ తర్వాత ఏ సమస్య వచ్చిన కానరారు రైతు :లక్ష్మారెడ్డి, కుప్పానగర్ నేను 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి పంట వేసాను ఒక ఎకరాకి 2 నుండి 3 పత్తి పాకెట్లను మరియు 5 వేయిల రూపాయల రాసాయనిక ఎరువులు వాడిన, ఒక వేళ వర్షాలు పడకపోతే ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టమే కాబట్టి ప్రభుత్వం కౌలు రైతులను కూడా ఆదుకోవాలి అని నా మనవి

# మాకు ఇసుక, గ్రావెల్ ఇప్పించండి కలెక్టర్ సారు!



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28:ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ మోడల్ కాలనీ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కలెక్టర్ ను నిర్మాణం కొరకు ఇసుక మరియు బేస్ మెంట్ లెవెల్ లో పోయుటకు గ్రావెల్ కావాలని కోరగా కలెక్టర్ స్పందిస్తూ సింగరేణి వారితో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఆర్డీఓ రాజేందర్ గౌడ్,చల్లగుళ్ళ నరసింహారావు లు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ సిపిఐ



వేంసూరు//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28:ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని,ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల కోసమే పోరాటం చేస్తుందని,పోరాటాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయని తద్వారా పార్టీ బలోపేతాని కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు.ఆదినారాయణ పిలుపునిచ్చారు.వేంసూరు మండలం కందుకూరు లో కోటమర్తి రాములు అధ్యక్షతన జరిగిన కందుకూరు శాఖ జనరల్ బాడీ సమావేశంలో దండు ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టి వంద సంవత్సరాలు పూర్తయిందని,రానున్న డిసెంబర్ 26 వ తారీఖున 100 సంవత్సరాల కార్యక్రమం ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని,దీనికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సామాన్యులు బడుగు బలహీన వర్గాలు బ్రతకటానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడ్డాయని,ధరల మీద ధరలు పెరిగి సామాన్యులు కొనలేని,తినలేని పరిస్థితి ఏర్పడిందని,పేదలకు తిండి పెట్టలేని మోడీ సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని,పేదల పొట్ట కొడుతున్న మోడీ కి పేదల ఉసురు తగులుతుంది అని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా పేదలకు ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు,పెన్షన్లు ఇతర అనేక సౌకర్యాల కోసం సిపిఐ పోరాటం నిర్వహిస్తుందని,రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని,కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ మండల కార్యదర్శి రామలక్ష్మి,సహాయ కార్యదర్శిగా ఎన్నికైన షేక్.రంజాన్ బి,ఏఐవైఎఫ్ డివిజన్ అధ్యక్షులుషేక్. హమీద్, భాస్కర్,కోటమర్తి రాములు,పుష్ప సావిత్రి,సత్యభామ,వెంకటేశ్వరరావు,ఏడుకొండలు,రమణ,లక్ష్మీ,హుస్సేన్,రాహేల్,వెంకటమ్మ,బూసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అజీముద్దీన్ పదవీ విరమణ కార్యక్రమం



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక వెంగళరావు నగర్ మేరాజ్ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఇస్లామిక్ నూతన సంవత్సరం రోజున సింగరేణి జెవిఆర్ ఓసి సెక్యూరిటీ అధికారి మొహమ్మద్ అజీముద్దీన్ పదవీ రమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అజీముద్దీన్ ఉద్యోగరీత్యా పలు ప్రాంతాల్లో పనిచేశారని ఎక్కడ కూడా చిన్న పొరపాటు కూడా చేయకుండా అత్యంత నీతి నిజాయితీగా అధికారిగా తన యొక్క విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించి సింగరేణి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారని అలాగే సత్తుపల్లి పట్టణ ప్రజలలో కూడా సౌమ్యుడు గా,మంచివాడిగా పేరు తెచ్చుకున్నారని తన తోటి సహచర ఉద్యోగస్తులతో సన్నిహితంగా ఉండి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే వారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మహమ్మద్ అజీముద్దీన్ సేవలను కొనియాడారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఏ విధంగానైతే అందరితో కలివిడిగా ఉంటూ ఆయురారోగ్యాలతో మెలిగారో అదేవిధంగా పదవీ విరమణ అనంతరం కూడా మొహమ్మద్ అజీముద్దీన్ అందరితో అలాగే ఉండాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సహోద్యోగులు ,మేరాజ్ మజీద్ కమిటీ పెద్దలు,గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.పదవీ విరమణ చేసినటువంటి మహమ్మద్ అజీముద్దీన్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు భర్తీ చేయాలి



మనప్రజాప్రతినిధి//కొల్లాపూర్:రాజులతో యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుంటే మంత్రుల, ఎమ్మెల్యల కార్యాలయాలను ముట్టడిస్తాం. మండల అధ్యక్షులు కేతూరి నారాయణ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని బిజేపి కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈసందర్భంగా కేతూరి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాల దరఖాస్తులు తీసుకోవడం తప్ప అవి అమలుకు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు.అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అదేవిధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 50వేలనుండినాలుగు లక్షల వరకుఇస్తామని6000వేలకోట్లుకేటాయించిందన్నారు.ఈరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్యాబ్ క్యాలెండర్ ను తకచషణమే అమలయ్యే దిశగా నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగానిరుద్యోగ యువతను సమీకరించి బిజేపి ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన ఈసందర్భంగా తెలియజేశారు.

# రైతు భరోసా అందేవరకు పోరాడుతాం....



మనప్రజాప్రతినిధి //కొల్లాపూర్ న్యూస్:కొల్లాపూర్ మాజీఎమ్మెల్యే బీరంహర్షవర్దన్ రెడ్డి గారి ఆదేశాల అనుసారంగా నేడు బిఆర్ యస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే రైతుభరొసా కార్యక్రమాన్ని చేపట్టిందో రైతు భరోసాను ఎలక్షన్ల కంటే ముందు ఇచ్చిన మాట ప్రభుత్వం తప్పిందని మొదటగా ఒకటి రెండు విడుదలతో ఇచ్చి రైతు భరోసా కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది.మళ్ళీ ఇవాళ్ళ స్థానిక ఎన్నికలు వస్తున్నందుకు రైతు భరోసా కార్యక్రమాన్ని

**-మాజీఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డి అనుచరులు రైతులకు రైతు భరోసా అందేవరకు పోరాడుతాం....**

ముందుకు తీసుకురావడం జరిగింది.కొల్లాపూర్ మండలంలో దాదాపుగా 2000మఃదికిరైతు భరోసా అందలేదని ప్రతి ఒక్క రైతుకు నూటికి నూరు పాళ్లు రైతు భరోసా అందేవిధంగా జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాం వచ్చే నెల 05తారీఖు వరకు ప్రతి ఒక్క రైతు ఖాతాలో రైతు భరోసా జమ కాకపోతే ఎవరికైతే రైతు భరోసా అందలేదో పెద్ద ఎత్తున ఆరైతులను తీసుకొచ్చి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈసందర్భంగా బిఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు

# సీఎం రిలీఫ్ ఫండ్



మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 28 :అనారోగ్యంతో,బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం, ఒక వరం లాంటిదని, దుబ్బాక యూవజన మాజీ అధ్యక్షులు, సాయికుమార్ గౌడ్ అన్నారు.చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన కొంతులపల్లి జనార్ధన్ గౌడ్, కి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో 60,000 రూపాయల చెక్కును అందచేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా,సంక్షేమమే ధ్యేయంగా,ప్రజల ఆరోగ్యం,పట్ల ప్రత్యేక శ్రద్ధతో, ప్రజా ప్రభుత్వం, పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, ధత్తుగారి శ్రీను, మొగిలి నర్సిములు,చాకలి అంజయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు



మనప్రజాప్రతినిధి//మానకొండూర్ తేదీ 28 జూన్ :ఇల్లంతకుంట మండల లోని కునబోయిన పల్లెకు వెళ్ళే రహదారిలో వర్షం వల్ల కూలిన కల్వర్టు వద్ద ముస్కానిపేటకు చెందిన సంజీవరెడ్డి చనిపోయారు.ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండాలని ఇల్లంతకుంట యువజన సంఘాల నాయకులు వెంటనే రోడ్డు మరమ్మతు లు చేశారు.ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుల మామిడి రాజు,మాజీ వార్డు సభ్యుడు చిట్టి ప్రదీప్ రెడ్డి,మామిడి పర్శరామ్ ,కునబోయిన సుధాకర్. రేగుల కార్తీక్. తిప్పారపు శ్రీనివాస్ ,మొగిల్ల బాబు,తిప్పారు సతీష్ ,మామిడి నాగరాజు సతీష్.కునబోయిన కనుకయ్య ,పోలీసు సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అక్షయ హాస్పిటల్ లో (సి డి ఏ) చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1న డాక్టర్స్ డే సందర్భంగా చేర్యాల పట్టణంలోని కడవెరుగు రోడ్ లో గల అక్షర హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఈ శిబిరం యశోద హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించబడుతుందని అన్నారు గుండె జబ్బుల నుండి ప్రజలను రక్షించుటకు ఉచిత వైద్య శిబిరం,నిర్వహించబడుతుందని ఈ ఉచిత వైద్య శిబిరానికి చేర్యాల పోలీస్ డిపార్ట్మెంట్ వారిని, మున్సిపల్ సిబ్బందిని,జర్నలిస్టులను, న్యాయవాదులను,వారి కుటుంబ



## -చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
## -సిడిఏ అధ్యక్షులు రామగళ్ల పరమేశ్వర్

సభ్యులందరికీ ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలు చేయబడతాయని ఈ మధ్యకాలంలో గుండెనొప్పిన బారిన పడి చిన్న వయసు నుండి పెద్ద వయసు వారు అందరూ అకాల మరణం చెందుతున్నారని దానికోసం ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించి తగు సలహాలు,సూచనలు,చికిత్స అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సి డి ఏ కు సంబంధించిన డాక్టర్లు అందరూ వస్తారని వారు ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం పనిచేస్తారని అన్నారు గుండెకు సంబంధించిన పరీక్షలే కాక ఇతర ఆరోగ్య సమస్యల గురించి కూడా చికిత్స అందిస్తామని అన్నారు జూలై 1న జరిగే ఈ కార్యక్రమానికి చేర్యాల సిఐ.ఎల్. శ్రీను ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తున్నామని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో( సి.డి.ఎ ) ప్రధాన కార్యదర్శి డాక్టర్ రఘునందన్ రానా,కార్యదర్శి డాక్టర్.సంతోష్ కుమార్, డాక్టర్.ప్రణీత్, డాక్టర్. బాలకిషన్,డాక్టర్. శివ, డాక్టర్. శ్రీ వాత్సవ్, డాక్టర్. దయానంద్, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వెంటనే చేపట్టాలి సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్లి ఖమ్మం గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు.మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇందిరమ్మ ఇండ్ల కాలనిగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్ధిదారులతో అన్నారు. కలెక్టర్ క్షేత్ర పరిశీలన సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఎంపిడివో లు నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్, అధికారులు, తదితరులు ఉన్నారు.



# రష్మితకు ల్యాప్‌టాప్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన ఖమ్మం ఇందూరి రష్మిత 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 996/1000 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందింది. ఈ అపూర్వ విజయాన్ని డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, స్థానిక సంస్థల



అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ల దృష్టికి తీసుకెళ్లారు.నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమక్షంలో రష్మితను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా, ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడేందుకు 70 వేల రూపాయల విలువ గల హెచ్ పి ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ చేతుల మీదుగా బహూకరించారు.తన ప్రతిభకు తగిన గుర్తింపుగా రష్మిత, తమిళనాడు తంజావూరులోని శాస్త్ర యూనివర్సిటీలో బిటెక్ సిఎస్ఇ కోర్సులో సీటు సాధించింది. అయితే కుటుంబ పేదరికం కారణంగా చదువును కొనసాగించడంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. తండ్రి సత్యనారాయణ ముత్తగూడెం గ్రామం లో ఒక ప్రైవేటు స్కూల్లో చిన్న ఉద్యోగి. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నారై ఫౌండేషన్ లను సంప్రదించింది."కేవలం పేదరికం కారణంగా ఒక ప్రతిభాశాలి తన బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు" అనే తాత్పర్యంతో ముగ్గురు అధికారులు రష్మితకు ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు రష్మితకు "విద్యే నీకు ప్రపంచానికి పరిచయం. కష్టపడి చదువుకుంటే విజయాలు నిన్ను అనుసరిస్తాయి" అంటూ ప్రోత్సహక వాక్యాలు చెప్పారు.దాతల సహకారం తో తనకు కళాశాల ఫీజులు కట్టడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నట్లు కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు తెలియజేశారు.

# మాదక ద్రవ్యాలు వద్దు,ఆరోగ్యమే ముద్దు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 28 :అంగన్ వాడి టీచర్, మమత చేగుంట మండల పరిదిలోని పోలంపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ మమత ఆధ్వర్యంలో శనివారం నాడు మాదకద్రవ్యాల నివారణ, ర్యాలీ నిర్వహించరు, ఈ సందర్బంగా అంగన్ వాడి టీచర్ మమత మాట్లాడుతూ, యువత,మత్తు పదార్థాలకు, బానిస కాకుండా, బంగారు భవిష్యత్తును, పాడు చేసుకోవద్దు, అని మాదక ద్రవ్యాలను యువత వ్యతిరేకిస్తూ,చదువు పై శ్రద్ధచూపించాలని,మీ భవిష్యత్తు, మీపైనే ఉంది,మీపై నమ్మకం ఉంచిన మీ తల్లిదండ్రులను మోసం చేయవద్దు,మీరు ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని వారు, మీపై ఎన్నో ఆశలు ఉంటాయి,కాబట్టి యువత,చెడు అలవాటులకు



,దూరంగా ఉండి మిభవిష్యత్తును,మీరే కాపాడుకోవాలని,వారు కోరారు, అనంతరం పిల్లలతో ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో,పొలంపల్లి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, శ్రీనివాస్, వినోద, ఆయా, రజిత, విద్యార్థులు విద్యార్థినిలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుంద ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం అన్నారు. కొండపాక మండల కేంద్రానికి చెందిన బుద్ధి వెంకటప్ప కు ఇందిరమ్మ ఇంటి పత్రం అందజేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన ఆమెకి కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి, బిల్లులు పొందాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్, ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భానుచందర్, ఆత్మ కమిటీ



డైరెక్టర్ దుంపలపల్లి శ్రావణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం/సత్తుపల్లి, రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు



## -రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో వున్నాయి..

అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శనివారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె




మఠంపల్లి//మనప్రజా ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, అట్టి పిలుపుని మఠంపల్లి మండలంలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రత కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం రక్త మాంసాలను పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు..ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపునయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే
## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి: మిరుదొడ్డి. మండల పరిధిలోని నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అద్వర్యంలో మిరుదొడ్డి మండల పరిదిలోని మల్లుపల్లి గ్రామంలో మల్లుపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ. మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోచారు . తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈరోజు మల్లుపల్లి గ్రామంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మల్లుపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకుల అద్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట నిరుపేదలకు ఇండ్లను ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఇండ్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ నిరుపేద కుటుంబాలు ఇండ్లు నిర్మించుకోవాలని మంచి ఉద్దేశ్యంతోనె ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంతూరి లక్ష్మి శ్రీనివాస్, రజిత రాము, పూడూరి మహేష్, ఎండి జాహింగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీవీ ఛానల్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 28 : –బిజెపి మండల అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి ప్రజా పరిపాలనలో, పాలకులకు, ప్రజలకు,మధ్యల వారిగా ఉండే, ప్రసార ఛానల్ ను , ప్రజలను చైతన్యపరిచే జర్నలిజంపై ( మహా న్యూస్ టీవీ ఛానల్ ) ప్రధాన కార్యాలయం పై దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని, చేగుంట బిజెపి మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి మీడియా సమావేశంలోఅన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, ఫోన్ టాపింగ్ ,విషయంపై ప్రచారం చేసిందనే కారణంతో మహా న్యూస్ టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయం పై దాడి చేయడం ఎంతవరకు న్యాయమని, టీవీ చానల్స్ వారు తప్పుడు ప్రచారం చేయలేదు కదా, చేస్తే వారిపై వీరు లీగల్ గా వెళ్లాలి కానీ ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రత్రిక స్వేచ్ఛను, భగ్నం కలిగించడమే అవుతుందని అన్నారు, కొన్ని పత్రికలు చానల్స్ వారు నిజాలను నిర్భయంగా ప్రచారం చేస్తున్నారని, పార్టీలు ప్రజలలో నమ్మకం కోల్పోయి,పార్టీ మనుగడ కష్టమవుతుందని అక్కస్సుతో దాడి చేస్తున్నారనిఅన్నారు, వార్త ప్రసారాలపై దాడి చెయ్యడాన్ని చేగుంట భారతీయ జనతా పార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళ రక్షణ చట్టాలపై అవగాహన




-"మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం"
-త్రీ టౌన్ ఎస్ఐ మల్లేశం గౌడ్, సిద్దిపేట షీటీం బృందం

మనప్రజాప్రతినిధి //కొండపాక మండల్: మండలంలోని సిరిసినగండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు శనివారం త్రీ టౌన్ ఎస్ఐ మల్లేశం గౌడ్, సిద్దిపేట షీ టీం ఆధ్వర్యంలో మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాట్సాప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని, ఎవరికైనా బ్యాంక్ అధికారులని మాట్లాడితే బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ ఎవరికి తెలుపవద్దని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీం ని సంప్రదించి, వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలపడం జరిగింది. ప్రత్యేకంగా మహిళలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాల అని, సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీం ని సంప్రదించాలని .షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్పగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీం ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అని మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సాధించాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీ టీం బృందం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ శిరీష, మమత, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుప్రీం తీర్పు అమలు కోరుతూ సమ్మె!





వేంసూరు//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28: వేంసూరు,జూన్28,మన ప్రజాప్రతినిధి న్యూస్:అంగన్వాడీ టీచర్లకు మరియు ఆయాలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ,పెన్షను అమలు చేయాలని కోరుతూ జూలై 09 న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో సిఐటియు ఆధ్వర్యంలో పాల్గొంటున్నామని తెలుపుతూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల అంగన్వాడీ టీచర్స్ శనివారం వేంసూరు,వెంకటాపురం సెక్టార్ల సూపర్ వైజర్ లు వసంత,కమల లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు జీవమ్మ, వెంకటాపురం సర్కిల్ లీడర్ ఎలిజబెత్,పుష్ప,శాంతమణి,రాజ్యలక్ష్మి,సద్గుణ,పద్మజ,రోజా,రాణి,నాగేశ్వరి,లక్ష్మి,కళావతి,ధనలక్ష్మి ,రజినీ,శాంత కుమారి,రమాదేవి,జయ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ ఫౌండేషన్ వారి ఔదార్యం

మనప్రజాప్రతినిధి// చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని బైరాన్ పల్లి గ్రామంలో దాసరి సుదర్శన్,చేసిన అప్పులు కట్టలేక ఆత్మహత్య చేసుకొన్నారు.వారి కుటుంబ పరిస్థితి చాలా దయనీయంగా ఉండడంతో ఇట్టి విషయాన్ని ఉదయ్ ఫౌండేషన్ సిద్దిపేట వారు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులు అర్పించి,ఒక క్వింటాల్ బియ్యం, కిరాణం సామాగ్రి,వేయి రూపాయలు నగదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తౌట పశుపతి, బుట్టి సత్యనారాయణ, ఆడెపు నరేందర్, పందిళ్ళ నరసయ్య, గణపురం యాదయ్య, చందా శ్రీకాంత్, కుడిక్యాల పవన్, బండి శ్రీనివాస్ ముసిని భాస్కర్, కోరిగింజ రమేష్ గార్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు,దాతలు ఎవరైనా ఉంటే బాధిత కుటుంబానికి సహాయం చేయవలసిందిగా ప్రార్ధన.



# దామోదర రాజా నరసింహని కలిసిన మట్టా

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28:- హైదరాబాద్- ముఖ్యమంత్రి కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలిసి భారత రత్న,మాజీ ప్రధాని స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్. సెక్రటేరియట్ లో- తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని కల్లూరు, పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .. సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి మరియు సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి గురించి మరియు నూతన నర్సింగ్ కాలేజీ గురించి మరియు పలు సమస్యల గురించి వారితో కాసేపు మాట్లాడారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.





# మెగా హెల్త్ క్యాంప్

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 28:ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జామే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో జామే మసీదు వెనుక గల ఇఫ్తార్ ప్రాంగణంలో ఆదివారం (29-06-2025) నాడు సత్తుపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ముస్లిం సోదరులు మరియు పిల్లల కొరకు సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ మౌలాలి, డాక్టర్ వనమా లక్ష్మణ్ సాయి ల చేత ఉదయం 09.00 గంటల నుండి మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, అతి తక్కువ ఖర్చుతోనే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు (పురుషులు మాత్రమే), పిల్లలు వినియోగించుకోవాలని సత్తుపల్లి జామే మసీదు సదర్ షేక్ నాయబ్ రసూల్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ కమల్ పాషా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.








# మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామనియోజకవర్గం,మద్దూర్ పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళలరక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఈవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్, ట్రాఫికింగ్, సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్,మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారేది..?

మనప్రజాప్రతినిధి//మెదక్ అల్లాదుర్గం జూన్ 28: ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారేది అంటూ కార్యాలయాలకు వచ్చిపోయే ప్రజలు అడుగుతున్న ప్రశ్న ఇది. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో అల్లాదుర్గం తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం, పశు వైద్య కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ఈ కార్యాలయాలకు అవసర నిమిత్తం వచ్చే ప్రజలకు దారి తెలియక ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు. కొందరైతే, వారి వారి వాహనాలపై వచ్చేవారికి కార్యాలయాలకు వెళ్లి దారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు రేపుగా పెరగడంతో ప్రభుత్వ కార్యాలయాలకు దారేదని తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు. ఒక కారు వస్తే కానీ ఇంకో కారు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి దారే సరిగ్గా లేకపోతే ప్రజా పాలన ఎలా కొనసాగుతుంది అంటూ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. పట్టుమని పది కార్లు పట్టే స్థలం లేని కార్యాలయాలు అంతేకాక వీధిలైట్లు లేక రాత్రివేళ ప్రభుత్వ కార్యాలయాలు చిమ్మ చీకట్లోనే ఆ కార్యాలయాలకు రక్షణ ఏదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా. లేక పాలకుల అలసత్వమా తెలీదు కానీ వచ్చి పోయే దారి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు వారు వెల్లడించారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా పాలకులు, నాయకులు స్పందించి ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలని వారు కోరుతున్నారు.



# చేర్యాలలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం పదకొండు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చేర్యాల మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి బాబు, ఈసుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




## -ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసిన కత్తుల భాస్కర్ రెడ్డి

# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, నియోజకవర్గ ఎమ్మెల్యే%డ%బిఆర్ఎస్ పార్టీ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని, మొయినాబాదులోని వారి ఇంటిలో పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం బాగుండాలని రత్నాలయంలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ఎమ్మెల్యే పేరు మీద పూజ చేయించి వేములవాడ రాజన్న ఆలయంలో పూజ చేసిన అభిషేకము లడ్డును ఇచ్చి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడం జరిగినది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పట్టణాధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి , పట్టణ కార్యదర్శి బురగొని తిరుపతి గౌడ్, నాయకులు: యాట యాదగిరి, బిరెడ్డి ఇన్నారెడ్డి, మంచాల కొండయ్య, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, పచ్చి మడ్ల మహేందర్ గౌడ్, పచ్చి మడ్ల మానస గౌడ్, చింతల పరుశరాములు, రామ గళ్ళ బాబు, యాట బిక్షపతి, నర్రా ఐలయ్య, కామల్ల అనిల్, పచ్చి మడ్ల బాచి,తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్

మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 28 :అనారోగ్యంతో,బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం, ఒక వరం లాంటిదని, దుబ్బాక యూవజన మాజీ అధ్యక్షులు, సాయికుమార్ గౌడ్ అన్నారు.చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన కొంతులపల్లి జనార్ధన్ గౌడ్, కి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో 60,000 రూపాయల చెక్కును అందచేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా,సంక్షేమమే ధ్యేయంగా,ప్రజల ఆరోగ్యం,పట్ల ప్రత్యేక శ్రద్ధతో, ప్రజా ప్రభుత్వం, పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, ధత్తుగారి శ్రీను, మొగిలి నర్సిములు,చాకలి అంజయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.